# "యమధర్మరాజుగారు సమిలి మింగిన తెలకపిండి"

ఆ క్రితంరోజు సాయంత్రంవరకూ నా వైద్యం స్వయంపాకంమీద నడుస్తోంది. నాటి సందెవేళకి పాకం ముదిరి కరడుకట్టుకు కూర్చుంది.

మకాం — ఒంగోల్లు రహదారి బంగాళా — ఒకవిధంగా శాశ్వత సభ్యత్వం. స్వకుటుంబం మినహా మా పుగాకు కంపెనీ పరిజనులు కావలసినంతమంది యథావిధిగా పరివేష్టించివున్నారు. వారివారి సంతాప సానుభూతులను ఎప్పటికప్పుడు అందజేస్తున్నారు.

శరీరస్థితి అదుపుబాటులోనే వున్నట్లనిపిస్తుంది నా మనస్సుకు. ఎటొచ్చీ ఎగశ్వాస దిగశ్వాస.

మా కమిషన్ ఏజంటు రాములు - యేదుగుండ్లపాడు వాస్తవ్యుడు — ఒక శుద్ధ కోమటి శెట్టి! అయినా తన యిరుగు పొరుగు గుంటెల దగ్గరనుంచీ కొదవపెట్టి వేశాడు నన్ను గురించి.

ఇంజక్షన్లతో నిండిన ఇంగ్లీషువైద్యం నాకు హితవుకాదని తెలుసుకున్నాడు. ఏదుగుండ్లపాడులోవున్న శంకరయ్య వైద్యుడు నా నాడిని * "ప్యాసింగు" (* "ప్యాసింగు" (*Passing*): పుగాకు వ్యాపారపు కొనుగోలు సందర్భంలో ఎదురయ్యే పరిభాష.) చెయ్యడానికి ఎలాగైతేనేమి తెగించి ధైర్యం చేశాడు. అతడే ఆ వూరికి పూజారి, బడిపంతులు, జోస్యుడు, ఘనవైద్యుడు, నిఘార్సయిన లిటిగేంటు!

నాలుగు దిక్కులా పదహారుసార్లు కలియజూశాడు. ఎదురుగా 'శవాకారం - శివుని నైజంతో' ప్రత్యక్షమవుత నేనే కాబోలు. నా నాడిమాత్రం జారిపోకుండా బిగపట్టుకు కూర్చున్నాడు!

*   *   *

రాత్రి తొమ్మిదిగంట లయివుంటుంది.

రాములు నా లిక చప్పరిస్తున్నాడు. అతని మేనల్లుడు నారాయణ నాకు నిత్య కాపలా. ఇతని తమ్ముడు రంగయ్య బంగాళా ఆవరణలో కాసుకు కూర్చున్న 'ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం' వంటి 'మెసెంజర్'. అతని కిరుప్రక్కలా ఇద్దరు గుమాస్తాలు! నా కడసారి మాటల 'స్టేటిమెంటు' ను గుంటూరు హెడ్డాఫీసుకు చేరవెయ్యడానికి ఒకరూ, బెజవాడలో పుట్టింటిదగ్గర కలలుకంటున్న నా భార్యకు వర్తమానం అందజేసి, వాస్తవిక జగత్తును ముఖాముఖీ యెదుర్కోడానికి ఆమెను హెచ్చరించడానికి ఒకరు...!

ఏమంటే ఏమౌతుందో అనే జిజ్ఞాసతో శంకరయ్య తలమాత్రం ఊగిసలాడిస్తున్నాడు: అతని దృష్టిలో నేనే ఒక వైద్యమార్తాండుణ్ని... వైద్య నిఘంటువులూ మందుల కోటలాగులూ కంఠతా నాకు రావడంవలన కలిగిన చలవ! — ఏ మందు పేరు చెపితే ఏమనుకుంటానో అనే మీమాంస పడుతున్నాడు.

సరిగా అప్పుడే కాబోలు వేంచేసినట్లున్నారు శ్రీవారు - బంగాళా వరండాలో తటపటాయిస్తున్నారు:

అనేక ఘరానా మనుష్యులు సభకూడివుండగా లోనికి రావడమా అని కబోలు...

శంకరయ్య కడకు నా జాతకంతో భవిష్యత్తును లెక్కకట్టి నీరసంగా మూలిగేడు: "* నెమ్ము బాగా యెక్కువయిపోతోంది —" (* నెమ్ము: ఒంగోలు గ్రామీణ తెలుగులో 'జలుబు'కు వాడుక పదం: ఇక్కడ 'వాతం' కావచ్చు, 'కఫం' కావచ్చు...) ఇంకా అనేకం కావచ్చు!

చివరకి ధైర్యం చేశాడు, "కందుకూరులో మా మావఁగారిదగ్గర మందులు - వంటౌషధాలు... మంచివి... మరి మనిషిని - " అంటున్నాడు.

"పంపిద్దాం..." రాములు అందుకున్నాడు. "నారాయణా! రంగయ్యని సైకిలేసుకుని —"

నారాయణ బయలుదేరబోయాడు: రాములు - "నే పంపిస్తాలే" అన్నాడు. "ఇలా చూడు పంతులూ!" అని శంకరయ్యతో గుసగుస లాడుతూ బంగాళా వరండాలోకి నడిచేడు.

— అంత అయ్యవారు లోనికి విచ్చేశారు - మెల్లమెల్లగా, చల్లచల్లగా, అతి బరువుగా! ఇంతవరకూ ఉక్కబోస్తున్న గది వాతావరణం మారిపోయి నాకు చలి వేస్తున్నట్లనిపించ సాగింది.

'రాయబారం' నాటకంలోని అద్దంకి శ్రీరామమూర్తిగారి 'విదురు' వేషం నాకు స్ఫురణకు వచ్చింది. నారాయణ తనలో గొణుక్కుంటూ విలవిల కొట్టుకుంటున్నాడు: మందుసీసాలు సర్దేడు. లైటు పెద్దదిచేసేడు. వరండా గుసగుసలు మనసుని కీకగా అటు తిరిగి చీకట్లో విలీనమయ్యాడు.

నా మంచం సమీపించేరు శ్రీవారు. వెనక వీరిని చూసినసంగతి నాకు గుర్తుకు వచ్చింది: బ్రాహ్మణ నిడమానూరునుండి పుగాకు బేళ్ళు ఒకే ఒకసారి అమ్మకానికి తరలించుకు వచ్చేరు... మీరే అనుకుంటా — లేక ఆయనకి తమ్ముడో ఈయన. అందరు రైతులతోటీ ఈయన పుగాకు లెక్కకుండా సుస్తాగా ఇచ్చివేసినట్లే నాకు జ్ఞాపకము.

మంచంమీద కొస్త లేవబోయాను, కూడదనుకుంటూనే. శ్రీవారిని ఆశీనులు కమ్మని సంజ్ఞచేశాను. వారు నన్ను పరిశీలిస్తున్నట్లున్నారు.

'మీకు సుస్తాగా ఇచ్చేశామనుకుంటా—" అన్నా, ప్రారంభవాక్యంగా.

ఆయన బహు కొలదిగా చిరునవ్వు నక్కబోయాడు; నన్ను నా రోగాన్నీ మానీ నీరసించాడు.

"మీరు ఇంకో రెండుమూడు వారాలు తాళింతర్వాత రండి." నాకు కొస్త వోపిక వచ్చింది. లేచి కూర్చున్నా. "అప్పటికి మా చేతికూడా కొంత డబ్బాడుతుంది. నలుగురు రైతులకీ అంతో ఇంతో కొదవ పెట్టాలనే మా వుద్దేశ్యం -" అన్నాను, పొరలుగా దొర్లుకువస్తున్న ఆయాసాన్నీ దగ్గునూ ఆపుకుంటూ.

ఆయన ఏదో సమాధానం చెప్పబోయాడు - నేను రాబోయే సంవత్సరపు పుగాకు ధరలను గురించీ ఫలితాలను గురించీ

యథాశక్తి సమీక్షిస్తున్నా. నాలో ఉత్సాహం బయలుదేరుతోంది - ఎదురుగా బల్లమీద నిరీక్షిస్తున్న సిగరెట్టు డబ్బా అందుకోబోతున్నా - ఇతోధిక యోగబలాన్ని చేకూర్చుకుందామని...

—ఇక ఆయన తాళలేకపోయాడు;

ఒక్కసారి ఆయన శరీరమంతా దద్దరిల్లినట్లు కంపించిపోయింది;

"నేను యమధర్మరాజా గార్నండి" అన్నాడు.

* * *

ఆ మాటలకు నేను కొంచెం ఆలోచించవలసిన పరిస్థితి యేర్పడింది. ఇక తప్పదని సిగరెట్టు ముట్టించేను. ఒక్క పీల్పుతో పొదిలోని ప్రాణంవలె, లోనున్న దగ్గంతా వెలికివచ్చి నిలబడింది.

"ఎక్కడ పనచేస్తున్నారూ?" ఏదో అడిగేను—

"అబ్బే—ఇదే రావడమండీ"—

"అంటే-?"

"అంటే - మీపని మీదేవస్త... లెఖ్ఖ సుప్తా అయింది కాబట్టే—"

నా జుట్టంతా తడిసిపోతోంది. ఒకవంక కాళ్ళూ చేతులూ బరువెక్కుతున్నాయి. నాలో - లోలోన - ఇంకా మిగిలున్న ఇంగితం ఏదో స్ఫురింపజేసింది—

"అంటే... తమరు..."

"చిత్తం..."

నేను గతుక్కుమన్నాను. రైలుబండి టాపుమీద నిలుచుని ప్రయాణం చేస్తున్నట్లనిపిస్తోంది. "అప్పుడే యేం కొంప మునుచుకుపోయిందండీ" అని మాత్రం నసకగలిగేను.

నా కళ్లముందు తిరుగుతున్నారు: వెయ్యి మంది ఆడకూలీలు, వందమంది మొగకూలీలు, గుమాస్తాలు, రైతులు, ఎక్సైజు డిపార్టిమెంటు, గ్రాడింగు కావలసివున్న వెయ్యి బేళ్ల పొగాకు... ఇంకా సంవత్సరం కూడా పూర్తిగా కాపురం చెయ్యని పుట్టింటిదగ్గర పడివున్న ఇల్లాలు - అమలాపురంలో వున్న అమ్మ, నాన్న, చెల్లెళ్ళ సైన్యం...

శ్రీ యమధర్మరాజావారు యెదురుగా కుర్చీలో భోజనాని కూర్చున్నారు. నా కర్తవ్యాన్ని ఒక పెద్ద పర్వతంలా క్షణం క్షణం యెదురుగా కనపరుస్తున్నారు.

"కూర్చోడానిక్కూడా శక్తిలేని ఈ పరిస్థితుల్లో ఈ ప్రయాణం ఎల్లాగా అని?"

వారి ముఖం విప్పారింది: "మీకు శరీర కష్టం యేమాత్రం ఉండదులెండి!"

"అది సరేలెండి -" ఆయన మాటలు, అసలే నీరసంగా వున్న నా గుండెలకి, గుచ్చుకున్నట్లయింది. "లెక్క సుప్తా అయిందని మీ రంటున్నారేగాని," యేదో నూతిలోంచి వస్తున్నట్లు నా కంఠస్వరం నాకే అనిపిస్తోంది, "నా పుస్తకాలనిబట్టి అసలు కాతాలు సరిపడ్డాయా లేదో చూచుకోనక్కరలేదా?"

"అయ్యిందంటు—"

"అంటే అయిపోయినట్టేనాండి?"

"..................."

"ట్రయల్ బ్యాలెన్సు వెయ్యాలి - బ్యాలెన్సు షీటు - ప్రాఫిట్ అండ్ లాస్ చూడాలి—"

"..................."

"మీరు ఎక్కువగా మాట్లాడకండి స్వామీ! ఉత్తణాప్యన్ని ఆయాసం వస్తుంది..." ఆయన బుద్ధదేవుడిలా గ కూర్చోడం నాకు కొంత హెచ్చరికగా వుంది. "మనం వుండేది వ్యాపారయుగం. రైతు అన్న కనీస హక్కులూ అనువిభస్తూ రూపాయల నోట్లకట్టల మధ్య నలిగిపోతూ దొర్లుకుపోతున్నాడు. అసలే కలికాలం - అందులోనూ చలికాలం! ఇక - మంచినీళ్లైనా దొరకని వొంగోలు పురం!!... ఏదో మనం లెక్కలు సరిచూసుకుని ఫలానా చోట ఉన్నాం అని మర్యాదాగా అనిపించుకుంటే సబబు -", అని, చిత్రగుప్తుడిమీద భారంవదలి, నడుం వాల్చేను.

రాజావారు ఒక్కక్షణం వారి వేళ్ళ ఉంగరాలకేసి దృష్టి పోనిచ్చుకుని సాగించేరు: "పంతులుగారూ! ఉత్తి కంఠసోష పెట్టుకుంటున్నారు! నా లెఖ్ఖ కరక్టు..."


ఎందుకు వాటర్ ప్రూఫ్ మరియు సెల్ఫ్ వైండింగ్ గా చేయబడింది?




రోలెక్స్ ఆయిస్టర్ పెర్ పెచ్యువల్ ప్రసిద్ధిగాంచిన ఆయిస్టర్ కేసులోనున్న పూర్తిగా తప్పు లేకుండా నడచే వాచీ. పెర్ పెచ్యువల్ 'రోటరు' మరలతో తప్పకుండా అదే కీ యిచ్చుకుంటుంది. మరియు నిజంగా ఆధునిక గడియారములు చేయు కళలో ఒక అనుపమ సృష్టి.

రోలెక్స్ వాచీని దానంతటదే కీ యిచ్చేకొనేదిగా చేయుటకు కారణము దానికి కీ యిచ్చే తొందర మీకు లేకుండా చేయడానికి కాదు. కాని దాని మెయిన్ స్ప్రింగ్ మీద నిరంతరము సరియైన బిగువు ఉండేలాచేసి అది యింకా ఎక్కువ సున్నితముగ నడచేలా చేయడానికే. ఇది సాధించుటకు దాని యంత్రమును నీరు, దుమ్ము, మలినము మరియు ధూళివంటి హానికరమైన వస్తువులనుండి కాపాడుట అత్యవసరము. రోలెక్స్ ఆయిస్టర్ పెర్ పెచ్యువల్ హామీగల వాటర్ ప్రూఫ్ వాచీ: అది తప్పకుండా దానంతటదే కీ యిచ్చుకుంటుంది. దాని యంత్రములు దిట్టముగ తయారగుటవలన మీరు ఏతవక ఎంత పనిచేసినా ఆట లాడినా పరవాలేకుండా రోజూ 24 గంటలూ చేతికి పెట్టుకోవచ్చును. ఎల్లప్పుడూ తప్పులేకుండా సరియైన టైము చూపుటకు దానిని మీరు పూర్తిగా నమ్మగలరు.

రోలెక్స్

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:

మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,


మౌంట్ రోడ్, మద్రాసు

R. 734

# ‘యమధర్మరాజుగారు నమిలిమ్రింగిన తెలకపిండి’

లెఖ్ఖ ప్రకారం మీరు ఒక్క క్షణం ఇక్కడుండ డానికి వీలులేదు.”

నాకు వళ్ళు మండిపోయింది. చటీలున మంచంలో లేచి కూర్చున్నాను.




పెర్టుసిన్ ... లిమిటెడ్, ... అండ్
... ఇండియాలో
ఇన్ఫా లిమిటెడ్, పోస్టు ఆఫీసు బాక్సు నెం. 1041, బొంబాయి-1
వారిచే తయారియినది.

“ఏదీ - ఆవర్డా ఇలా యివ్వండి...”

“ఆయన వెనకా ముందూ చూడసాగేడు.

“తేలేదా? ఉఁ! నాకు తెలుసు. ఇది నిత్యానుభవం!”

“ఇది సామాన్యంగా అవసరం వుండదు కాబట్టి-”

“తమరు తేలేదు. అసలు అవసరమే లేదు లెండి! లెక్కలు - సుమ్మాలు- అంటూ ఏవేవో పదాలు దొర్లించేరు. కాబట్టి ఆవర్డా విషయం తెచ్చేనేగాని—”

“రామరామ - యంతమాట! లెఖ్ఖ మాత్రం శుద్ధ—”

“నిజం!!”

“చిత్రం—”

“కాదని నే ననగలనా?...ఒకసారి ఈ కళ్ళు ఈ బొందని వుండగానే చూసుకుందామని - అదో తృప్తి! వెఱ్ఱి!!”

మనిషి కొంత జంకుతున్నట్లు కనపడ్డాడు.

“కానియ్యండి. ఇదంతా అనవసరమే! వట్టి కంఠశోష!!” ఇక ఉపన్యాసం సాగించాను. “రెండే రెండు మార్గాలు: చిత్తా ఆవర్డాలు తెచ్చి ఋజువుపరుచుకుని నన్ను తీసుకుపోవడం: లేదూ - అందరిమాదిరే! పీకకి తాడు పురేసి తీసుకుపోతారో - ఏ పెట్టెలోనన్నా పార్సెల్ చేసి అందిపుచ్చుకుంటారో!...మాటవరసకే అనుకోండి - ‘ఇప్పుడివన్నీ అడగడానికి నువ్వెవడివోయ్ ముండా’-అంటే నోరునొక్కుకు కూర్చోవలసిందేకదా!...”

“............”

“మీరు ‘యమరాజు’ అని కాక ‘యమధర్మరాజు’ అని పేరు పెట్టుకున్నారు కాబట్టి ఈ స్వస్తి. లేదూ ఇండియా ప్రభుత్వంలాంటి ఉల్లిపాయల వర్తకముంటారా మీది? కానియ్యండి - చేతులెత్తేస్తాం—”

—అని పెళ్లకిలా పడుకున్నాను.

“అంటే నామాటమీద నమ్మకం లేదంటారా?” అన్నాడు దీనంగా.

“మహాను భావా!” ఒక్క నమస్కారం బంగాళా దూలానికి సమర్పించేను. “నే నెంతటివాణ్ని? మహా అల్పుణ్ని. ఏ మంచినీళ్ళు తాగుతూం టేనో సిగరెట్టు కాలుస్తూం టేనో గుటుక్కుమనిపోయే ప్రాణంగలవాణ్ని...ఎంతటి మనుకోరమూ తీపీ ఈ కళేబరంమీదుంటే మాత్రం? ప్రాణమే నాది కానప్పుడు బూడిదయి పోయే ఈ బొందమాత్రం నాదా? నేను....నేను...”

“నమ్మకం పొటంటున్నా—?”

“కావలసినంతుంది - భయం కూడా ఓ కొంచెంత వుంది. మాటలమీద ఎప్పుడూ నమ్మకం వుంటుంది. లేకపోతే ఈ వ్యాపారానికి పనికివచ్చేవాడి నేకాదు. మాటలు...

చేతలలోకీ– ఆచరణలలోకీ వచ్చేసరికే వచ్చి వెలక్కాయ గొంతుకులో పడుతుంది... ఇంతకీ ఆ రోజులు వేరు. ఆ ధర్మమూర్తులు వేరు. ఇక ఆ కనపడే మీ శరీరం కూడా పాతపుక్కిటి పురాణమే అయినా – కాలాన్ని బట్టి తత్వం మారిపోడం లేదూ? తేజస్సంతా చచ్చిపోలేదూ? లేకపోతే – ఈ దీనుడు – కేవలం ఈ సామాన్య మనిషి ప్రాణి – మీ మొహంకేసి చూడడమే! స్వయాన మీ మొహంమీద సిగరెట్టు కాల్చి పారెయ్యడమే?! ...అందుకనే నమ్మకాలు సన్నగిల్లి నశించిపోతున్నాయ్! ఋజువులు చేసుకునే అవసరాలు ఆసన్నమయ్యాయ్..."

అతను కొంతసేపు గింజుకున్నాడు; మరింతసేపు చాలా చాలా జంతికలు నమిలేడు; చివరకు లేచి నిలబడ్డాడు:

"ఏదో కొన్ని గంటల తేడాలో నాకు పెద్ద ముప్పొచ్చేదేమీ లేదు – అందును గురించి నన్ను నిలవదియ్యడానికి త్రిమూర్తీ దిగిరాడు. 'ప్రెస్టిజ్'కోసం బాధపడుతున్నా......లెఖ్ఖ సరిచూసుకున్నాకే కానిద్దాం లెండి—"

"అచ్చే యంత మాటా? మీరు పని ముగించుకు—"

"మళ్ళీ వొస్తాలెండి......అందాకా సెలవ్—"

నాకు చాలా నీరసం వచ్చేసింది, కళ్లు గిర్రున తిరగసాగేయి, చెవుల్లో వడగాడ్పులు వీస్తున్నాయి, ఈ వాగ్యుద్ధంతో త్రాణ కాస్తా చప్పబడిపోయింది, ముచ్చెమటలూ పోశాయి...కళ్లు మూసుకున్నా.

స్మారకం తప్పిపోతుందేమో...ఇన్ని నీటిచుక్క లెవళ్ళన్నా నోట్లో పోస్తే బావుండును. ఆయన వెళ్ళిపోయేడు– కాసిని మంచినీళ్లందించేవాడు. సోలిపోతున్నా –

మరి కొస్త సేపటికి – నారాయణ కాలోలు – తులసి తసరులాంటి నీళ్ళు నా నోట్లో పోస్తున్నాడు! నా ప్రాణాలు కుదుటపడుతున్నాయి...

* * *

మధ్యాహ్నం మిడసరి అగ్నం వేళ – కేవలం నిరాకార నిరంజన స్వరూపంతో – ఇటు భూమికీ అటు ఆకాశానికీ కాకుండా– మంచం అనే అంపశయ్యమీద పడివున్నా.

నాగది కురుక్షేత్రమయ్యింది. నా శరీరం ఒక పద్మవ్యూహం. అందులో రారాజున్నాడో లేడో కాని పందముంది అభిమన్యులు మాత్రం వ్యూహాన్ని ఛిన్నాభిన్నం చేసుకుపోతున్నారు – తెల్లవారు ఝామునుంచీ.

ఓకవంక శంకరయ్యా అండ్ కంపెనీ వారు శరీరంలోని ప్రతి భాగాన్నీ తెగ తెంపులు చేసుకుని తంపకాలు సాగించుతున్నారు. ఎవరికి వచ్చిన వాటాతో వారు కుస్తీలు పడుతున్నారు.

అంతా వారి యిష్టం – వారి చిత్తా చిత్తం. ఉత్సాహం కొద్దీ ఒక్కొక్కసారి సలసల నీళ్ళతో నన్ను కాల్చిపారేస్తున్నారు. రంగు రంగుల పూతలు పట్టిస్తున్నారు. గుండెలమీద బరువులు పెట్టి పెట్టి మాత్రగా దింపేస్తున్నారు. నన్ను నలిపి నలిపి, ఉక్కిరి బిక్కిరిచేసి, పెరుగు పిప్పిని చేస్తున్నారు.

వీరి వీర విహారానికి తాళలేక నాలో వున్న మాంస కండరాలను రవంత సేపు ఎక్కడో దాచుకున్నాను. నరాలను చంపివేసుకుని బొమికలను మాత్రం వాళ్లకు వదిలిపెట్టేను...

వారి యధాశక్తి పరిచర్యలతో మధ్యే మధ్యే నాకు స్పృహతప్పిపోతోంది. నా బాధ వాళ్లకు చెపుతున్నా. నా భాష అర్థం చేసుకునే స్థితిలో వారు లేరు. వారి మాటలూ వారి చేతలూ నా కర్థం కావడమే కాదు, నా శరీరంమీద కావ్యశిల్పాలుగా కలకాలం మిగిలుండి పోతాయి.

ఎందుకేనా మంచిదని గుంటూరు సోడా షాపుకు ఒక మనిషిని తోలేరుట. బెజవాడ తోలకాన్ని గురించి శషభిషలు పడుతున్నట్టు తెలిసింది.

"ఈ సాయంత్రానికి గడిచి 'వేడి' అందుకుంటే –" ఫరవాలేదనే సూత్రం వారిలో వారు ప్రచారం చేసుకుంటున్నారు.

కడసారి ప్రయత్నంగా ఒక్కుమ్మడి పదిమందీ నామీదకు విరుచుకుపడ్డారు. అసలే విరిగిపోయిన నా శరీరభాగాలను ముంచానికి తాపడం చేసేశారు. అదేదో ద్రావకాన్ని శంకరయ్య సహాయంతో రాములుశెట్టి అతి నేర్పుతో నా నోటికుండా కడుపు తిత్తిలోకి, అక్కడనుంచి పేగుల సమూహంలోకీ, బలవంతాన్ని వ్యూహాస్త్రాలతో నెట్టి తన ఉపజ్ఞతను ప్రకటించుకున్నాడు.

ఇంతవరకూ నిద్రపోతున్న నా పేగులు ఆ ద్రావకంతో పెనగులాడుకో సాగేయి. లోపల జరుగుతున్న వ్యవహారానికి ఒకవంక నాకు నవ్వువస్తోంది. ఆ సంగతి నా పెదిమలు చెప్పలేకపోతున్నాయి. అది ఈ మనుష్యులు కనిపెట్టగలిగే స్థితిలో లేరు. చివరకు ఎదురుతిరిగిన పేగులే గెలిచేయి... పెద్ద వాంతయింది...

"ఇప్పుడింక చేసేదిలేదు...రెండు మూడు గంటల్లో మనిషి దార్లోకి రావాలి... ఆ తర్వాత ఆ పరమాత్ముడి దయ. అప్పటివరకూ మనం అతి నిశ్శబ్దంగా వుండాలి... రోగి నిద్రపోవాలి."

—ఇది నా ప్రాణంతో యుద్ధం చేస్తున్న ఘనవైద్యుడి 'బులెటిన్'.

* * *

ఎన్ని గంటలయ్యిందో సరిగ్గా చెప్పలేను. బరువెక్కిన నా కళ్లను తెరచుకున్నాను. శ్రీ యమధర్మరాజా గారే ముందుగా విచ్చేశారు. నిన్నటి సుద్దలే వేసుకుని వున్నారు. ఓ కుర్చీలో ఆసీనులయ్యారు...మౌనముద్ర వేశారు.

మరి కాస్తసేపటికి పెద్ద పెద్ద గ్రాంధిక పుస్తకాలు రెండు మోసుకుంటూ ఒక ముసలి నాటుకోటిశెట్టి బ్రాహ్మడుగారు వచ్చేరు—

"మా ఎక్కౌంటెంట్ జనరల్ – చిత్రగుప్తుడుగారు..." రాజావారు పరిచయం ప్రారంభించేరు. "ఇక్ష్వాకుల పూర్వీకుల నుండి అందరి ఖాతాలూ వీరికి కంఠస్థం!"

నేను మందహాసం చేస్తూ, "ఆ సంగతి తమరు వేరే సెలవియ్యాలా?" అన్నా. లేని





సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యవంతులగు సంతానమును కలుగజేయును.

అన్ని షాపుల దొరకును సీసా 2/8.

కృష్ణా లేబరేటరీ, బెజవాడ

# ‘యమధర్మరాజుగారు నమిలిమ్రింగిన తెలకపిండి’

శక్తిని తెచ్చుకుంటూ మంచంమీద చదికిలపడి, తలగడాలను దగ్గరకు లాక్కున్నా. చేతులూ కాళ్ళూ, వాటి మీదున్న రంగుల పూతల చిగింపులతో, నాకంత అందుబాటులో లేవు.

చిత్రగుప్తుడుగారు నన్ను కళ్లతోనే పరామర్శించారు. రెండు పుస్తకాలనూ బల్లమీద దించేరు. వాటి బరువుకి మునిసిపాలిటీవారి పురాణ యంత్రబ్రహ్మ మేజాబల్ల కొస్తా జవజవలాడిపోయింది.

“చిత్రగుప్తులవారూ!” రాజాగారు రీవిగా హుకుం జారీ చేస్తున్నారు. “వారిని పూర్తిగా సంతృప్తుల్ని చెయ్యాలి.” తమ శరీరాన్ని కుర్చీలో చేర్లాపడవేసుకున్నారు. ఎడంకాలిమీదికి కుడికాలు పోనిచ్చేరు. వారి కాలిజోడు మీసాలు గాలిలో కదలసాగేయి. “అప్పటికి పని పూర్తయిందీ అనాలి—”

చిత్రగుప్తుడుగారు కూడా సుఖాసీనులయ్యారు – వేరే కుర్చీలో. మునిసిపాలిటీ బల్లనే తమకు అనువుగా దగ్గరకు ఈడ్చుకున్నారు. పాత పట్టుపంచల గుడ్డతో బైండయిన రెండు పుస్తకాలనూ తమకు దగ్గరగా లాలించుకున్నారు.

ఆ తంతంతా చూస్తూవుంటే – ఓ మలకతాడు కళ్ళజోడూ, కొబ్బరిటెంక పొడుంకాయ కూడా నాకు స్మృతికి వచ్చేయి. కాని, వాటి అవసరం గుప్తుడుగారికి లేశం కూడా ఉండదు. ఒక్కసారి తను పొడుంకాయ పిలకని మాత్రం ఝాడించుకుని గట్టిగా ముడివేసుకున్నారు. మెడలో వేళ్ళాడుతున్న గుప్పెడు జంఝాలనూ సరిచేసుకున్నారు.

గుప్తుడిగారి ముఖాన విబూది రేఖలు మాత్రం దిట్టంగా కనపడుతున్నాయి. వ్యవహారం చూస్తే కనీసం రెండుసార్లన్నా భోజనం పూర్తిచేసినట్లు కనపడుతుంది. చూడ చూడ వీరు వీరశైవు లనిపిస్తుంది. ఇంట్లో సహధర్మచారిణిగారి పోరుకూడా కొంత ఉండివుండవచ్చు. పిల్లా జెల్లా విషయం మనకు తెలియదు. అడిగినా చెప్పేరకం కాదు.

యమధర్మరాజు అంతంత మాత్రంకూడా దొరికిపోయే ఘటం కాదనుకుంటాను. ఆయన వ్యవహారం చూస్తే, అవసరంవస్తే ఇక్కడ పదికాలాలపాటు తిష్ఠవేసేటట్లు కనపడుతుంది. అహంకారం – అహంభావం వగైరాలన్నీ వున్నా ముఖాన ఒక అమాయకత్వం తాండవిస్తుంది. జాతిమతాలు తెలియడంలేదు. అవి మూడువంతులు, నాగరికతా లక్షణా లవడంచేత, ముఖంమీద ప్రత్యక్షంగా స్ఫుటం కావడంలేదేమో. మీసాలు మాత్రం తీర్చి దిద్దినట్లున్నాయి.

వీరి విషయంలో ఒక్క సంగతిమాత్రం నిఖార్సుగా చెప్పవచ్చు. ఈ జాతకుడికి కుటుంబంలో ఈతిబాధలు వుండివుండవు. ఒకవేళ ఉన్నా అవి పట్టించుకోకుండా తిరగగలిగే ధీశక్తివుంది. ఎదిటివారిని చూస్తూ చూస్తూ అన్యాయం చెయ్యడం చేతకానివాడని చెప్పవచ్చు. ఈ ఒక్క గుణప్రభావమే ఈ వ్యక్తికి ఈ మహోన్నత పదవిని సమకూర్చింది...

చిత్రగుప్తుడు యంత్రబ్రహ్మ కాడు. ఘటికుడు. మా రాముడు శ్రేష్ఠికూడా కూడికలలో ఘనుడేకాని, నరకానికి ప్రయాణమై వెళ్లినతర్వాత, ఆ నాలుగువేల సంవత్సరాల సర్వీసు దివాణంలో పూర్తిచేసినా అతను చిత్రగుప్తుడు కాలేడు సరికదా, ఆఖరికి ‘జాయింట్ – సబ్ – అసిస్టెంట్ – డెప్యూటీ’ చిత్రగుప్తుడుకూడా కాలేడు!..

“ధర్మరాజా!” నేను మర్యాదా కుశల ప్రశ్నలు కానిస్తున్నాను. “మీ యింట మహాలక్ష్మి సమానురాలైన ‘యమి’ మహారాణీగారు క్షేమమే కదా?”

యమధర్మరాజుగారు సావధానంగా సమాధానం చెప్పబోతున్నారు—

చిత్రగుప్తుడు వెంటనే కార్యక్రమం ప్రారంభించేడు – ‘ఇటువంటి అనవసర ప్రసంగం మంచిదికాదు’ నే చూపు రాజాగారికేసి పోనిస్తూ—

టకటక ఎక్కాలు వప్పగించాడు; నా కొత్తాన జమా ఖర్చులు మానాలుగా మంచినీళ్ల ప్రాయంగా విమానవేగంతో చదువుతున్నాడు; నా గుణగణ వర్ణనలు అర్థానుస్వారాలుగా మార్చివేశాడు.

నే యెరగని వ్యవహారాలకు, తెలియని సన్నివేశాలకు – చక్కగా క్రయంకట్టేడు. నే యెరిగివున్న వాటిల్లో నన్నే నేరుగా విక్రయం చేశాడు... పెడుతోంది పసడ కుడిగాలి ధీమాతో! నా బ్రతుకులోని కడసారి అధ్యాయాలకు వచ్చేస్తున్నాడు.

ఒకానొక ఘట్టం టకటక చదివి, ‘ఖర్చు యింత’ అన్నాడు.

అప్పటికి నాకు ఊపిరి కొంత అందుతుంది.


“అగండక్కడ” అన్నాను. “ఆ వ్యవహారమంతా మీరు సవ్యంగా ‘రివర్సు’ చెయ్యాల్సుంటుంది.”

“అదెలాగ ???” తలెత్తకుండానే కొరకొర చూశాడు; ‘ఇటువంటివి కొరకబడవోయ్ పంతులూ’ అనే ధీమాతో.

“దానికేముందీ–” ఈ చెప్పుల్లని తీస్తున్న పద్ధతిలో అన్నాను. “రోజు బుక్కు ద్వారా ‘ప్యాస్’ చెయ్యండి... గాలిలో ఒక్క చెయ్యి ఆడించినంత మాత్రంచేత చప్పట్లొస్తాయా? అందులో ఇక్కడ రెండు వేరు వేరు చేతులు కలిసేయి... గాజుల చేతులుకూడా వున్నాయి!... ఇంతకీ అటూ ఇటూ కూడా వుంది. కొంత ఖర్చు; అంతే జమ... “ఐటమ్ కాన్సిల్” అవుతుంది! మొత్తం ఆరు ఎంట్రీలు !!”

చిత్రగుప్తుడీమాటు గట్టిగానే చిరాకుపడ్డాడు. “ఇది వడ్డీవ్యాపారం కాదండీ – అలాగ వకీల్ని కాన్సిల్ చెయ్యడానికి–”


బహిష్టు ఆగినదా?




ఎంతకాలంనుంచి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు నైనను దేవీపిల్సు తిరిగి అపాయంలేకుండ సక్రమపరచును. ఇండియా గవర్నమెంటు (సి డి ఎల్/688) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరీ క్రింద రిజిస్టరుచేయబడినది. ఇది గ్యారంటీ ఔషధము. అనేక యోగ్యతాపత్రములు కలవు. నకలి మందులు వాడి మోసపోవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0. నెలలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం.

సంతాన నిగ్రహం




స్పెక్‌పిల్సు రిజిస్టర్డు నెం. 266, గ్యారంటీ ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగించదు. ఇతర నకలి మందులు వాడి మోసపోవద్దు, అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి. పి. పి. వేరు.

**SEENU & Co., P. B. No. 1638 ( J ) Madras-1.**

బ్రాంచీలు : సింగపూరు, కౌలాలంపూర్. ఏజంట్సు : సిలోన్, బెంగుళూరు.

ప్రాతినిధ్యంలేని తావులలో ఏజంట్లు కావలెను.

"అంటే వడ్డీవ్యాపారం తమకు అలుసయింది! అదే లేకపోతే తమ రెక్కాడుండేవారో?"

"ఆఁ - మాట సామెతకన్నాను—"

"సామెతకే తీసుకుందాం... నే చేసేది వడ్డీవ్యాపారం కాదే! కంపెనీ...ఫరం... ఇండియా ప్రభుత్వపు చట్టప్రకారం రిజిస్టరు కాబడిన సంస్థ!—అప్పొప్పులు పరిమితం చేసుకున్న వ్యవహారం?! యాక్టు ప్రకారం నడుచుకుంటున్నాం—"

"వడ్డీగొడవ వొదలమన్నాను కదయ్యా దేవుడా!"

"ఎల్లా చూసినా - అసలు పోయినా వడ్డీయేకదండీ మిగిలేది? కావలిస్తే కాశీయాత్రకు వెడుతున్న మా సీతన్నగార్నడగండి—ప్రాణమేనా యిస్తాడుగాని వడ్డీ వదుల్తాడా?"...

నేను సిగరెట్టుమీద సిగరెట్టు కసితో కాలుస్తున్నా. నా వ్యవహారం పట్ల మొహంలో అసహ్యం ప్రదర్శిస్తున్నా, మర్యాదకోసం ఒకటిరెండుసార్లు ఆలోచించి, తల ఊగిసలాడించి, చివరకు అన్నాడు చిత్రగుప్తుడు:

"మీరన్నట్లు ఐటమ్ కాన్సెల్ చెయ్యడానికి యెంతమాత్రం వీల్లేదండి పంతులుగారూ!"

"వీలుందీ లేదూ..తర్వాత చూద్దాం..." తాపీగాఅన్నాను. "యమధర్మరాజు గారూ! ఆ బల్లమీది కాగితం పెన్నూ అందుకోండి ఆ ఐటమ్ కాస్త నోట్ చెయ్యండి...అఖర్ని చర్చిద్దాం—"

పాపం! ధర్మరాజు లేవబోయాడు.

ఏదో కొంప కూలిపోయినట్లు రెండు చేతులూ తూర్పుపడమరలకు తిప్పి, "ఈ తంతంతా చూస్తే" అని గింజుకుంటూ లేచి నించున్నాడు చిత్రగుప్తుడు, "లెక్కల పరిష్కారం నెల్లాళ్లు పట్టేటట్లుంది—"

"మరేం విచారించకండి. ఈ వూళ్ళో వెలిసివున్న * ఆదిలక్ష్మమ్మ ధర్మమా అంటూ సుష్టుగా భోజనం దొరుకుతుంది - అన్నిరకాల వసతి సౌకర్యాలూ అమరగలవు..." (* ఆదిలక్ష్మమ్మ: భోజనపు హోటల్ గల వితంతువు.) అన్నా వెటకారంగా—

తన మాడో కంట చూడసాగేడు గుప్తుడు నన్ను;

"...అవసరమయితే నే - కావలసినవారికే లెండి..." అని ముగించేను.

వ్యవహారం రసాభాసవకుండా తన్ను తను సంభాళించుకున్నాడు; విసావైసా తెమిల్చెయ్యొచ్చంటే—"

"పాపం దిగివచ్చారు! సామంలు!! అవునా చిత్రగుప్తుడుగారూ? ఈ బాధ లెందుకు? ఈ మడికట్టుకున్న పుస్తకాలెందుకు? దినదిన భత్యంలాగ రోజూ నాకాతాన అంతంత ఖర్చెందుకు?".

"నువ్వు రోజూ ఆడిన అబద్ధాలవిలువ!"

"అంటే తమ దివ్యచిత్తంలో నే జన్మ యెత్తింతర్వాత నిజం మాట్లాడలేదు - మీ కంటికి కనపడే మంచి చెయ్యలేదు - అని మీవాదన!"

"యల్లాగంటానయ్యా? మార్చి నెలలో ఆరుసార్లూ ఏప్రిల్ నెలలో నాల్గుసార్లూ... మొత్తం పదిసార్లు నిజం మాట్లాడగలిగేవు-"

"మరి నే చేసేదేవిఁటి?"

"వ్యాపారం...పుగాకు..."

"ఈ వ్యాపారం లాభించాలంటేయెలా? ఈ వ్యాపారాన్ని దినదినప్రవర్ధమానం చెయ్యడమే నా ప్రధాన విధ్యుక్తధర్మం కదా ... కొన్ని వందలజీతంయిస్తూ, నన్ను నమ్మి కొన్ని లక్షల ఖరీదు వ్యాపారాన్ని నాకు ధారపోసినకంపెనీని హరిశ్చంద్రుణ్ణయి గంగలో కలపనా? ఆవిధంగాచేసినా చివరికి నాకాతాన 'మోసం - అన్యాయం వగైరా రూల్సుకింద' నీచేతిలోపడేది ఖర్చే కదా!...నువ్వు చేసేదేవిఁటి?"

"ఈ బండచాకిరీ - "

"అది లాభించాలంటే? పకడ్ బందీగా ఎకౌంట్లు తయారీచెయ్యడం ... నువ్వు వండిన ఈవంట ఎప్పుడేనా ఈ మొనగాడు రుచిమాశాడా?"

ఆ మాటకు యమధర్మరాజుగారు అడ్డుకున్నారు - "నేను బ్యాలెన్సు షీటు మాస్తూవుంటా-" అని సర్దుకున్నారు.

"అదికూడా ఈయన వండిపెట్టిన యిడ్లీయేగా-" అని ఊదిపారేశాను. "ఇంతకీ... రాజాగారూ! క్షమించాలి - తమరు చదివినంత మాత్రాన్నే బ్యాలెన్సుషీటు వెనకాలి వ్యవహారాలన్నీ సమగ్రం చేసుకోగలిగే తాహతుగల వ్యక్తిగా మాత్రం కనపడ్డం లేదు—"

"యంతమాట! యంతమాటంట!!"

కలత చెందిపోతున్న రాజాగారివేపు నిదానంగా చూస్తూ అన్నాను:

"మీ ఘనత వేరే వుంది. మీ చేతిలో ఎల్లప్పుడూ న్యాయం జరుగుతుంది. ఆఖరికి ఓ క్షయవ్యాధిక్రిమికి కూడా నిఖార్సయిన న్యాయం జరిగి తీరుతుంది. న్యాయశాస్త్రంలో మీరు ఓ లైబ్రరీ...ఇక్కడ ఈ లోకంలో సుప్రీంకోర్టు కెళ్ళినా దొరకని న్యాయం మీదగ్గరేనా దొరుకుతుందని మా అందరికీ ఓ ధైర్యం. అందుకే 'వర మానవ' అంటూ మీకు లంచా లివ్వను. ఆ బుద్ధి మీకు లేదని అందరికీ తెలుసు. ఈ చిత్రగుప్తుడుగారికిమాత్రం వ్రతాలపేరుతో ఖచ్చితంగా లంచా లిస్తాం - ఆయన సజావుగా స్వీకరిస్తాడనే మాఅందరి నమ్మకం.."

చిత్రగుప్తుడు తతతత ఉడికిపోయాడు"

"నాకోసం నోములు చెయ్యమన్నానా??

"అన్నానో లేదో - చేస్తున్నారా లేదా? ఆఫీసరుగా అడిగితేనే ఇస్తున్నామూ లంచం??"

వ్యక్తిగతంగా తాము సంతృప్తి చెందినట్లే ధర్మరాజుగారు ఒకవంక కనపడుతున్నారు. చిత్రగుప్తుడు తనలో తను కీచులాడుకుంటున్నాడు.

నే నింకో సిగరెట్టు వెలిగించేను. "ఎన్ని చెప్పండి - ఈ చిత్రగుప్తుడుగారి వ్యవహారం ఏదోలా వుంది. ఈయనమీద చెకింగేవిఁటి? ఈ లెక్కలన్నీ ఆడిట్ చేయించేరా? ఈయన గీసిన గీటు—"

కూర్చున్న చిత్రగుప్తుడు ఇక తమాయించలేక, ఒక్కసారి లేచి నిలుచున్నాడు:

"పంతులుగారూ! నోరు చించుకుని హైరానా పడకండి...మా కాలఖర్మవశాత్తూ ఈ పుస్తకాలు నెత్తి నెట్టుకుని ఏదో మారుమూలలనించి అన్నియాతి బాధలూ పడుతూవొచ్చాం. అయిందేదో అయింది. ఇది నలుగురికీ తెలిసిందంటే - మాబాధ ఆ భగవంతుడికే తెలియాలి. ఇంక ప్రతీ వెంకట్రామయ్యా లెఖ్ఖ సరిచూసుకునేంతవరకూ రానంటాడు!"

"అబ్బో! యేం బాధపడిపోతున్నావయ్యా!! అక్కడికి అందర్నీ అడిగి వారి పర్మిషన్ తీసుకునే వెళుతూన్నట్టు!"—

"అబ్బెబ్బె—" రాజాగారు సమాధానం చెప్పేరు. "అడిగిన తర్వాతే - ఇష్టముంటేనే - తీసుకెడతాముండి. అది మా దివాణం లాయఖీ—"

"ఇల్లూ వొళ్లూ తెలియని స్థితిలో 'ఊఁ' అంటాడు - సరే - కానిచ్చేస్తారు..."

"విధానం ఏమైతేనేమిగాని - ముందుముందు మా బాధ-" అని చిత్రగుప్తుడు—

"అవవచ్చునండీ. మీకు బాధే! ఇందరు ప్రాణుల లెఖ్ఖలూ మీరే తయారు చేయిస్తున్నారూ అంటే, ఈ అందరికీ యెంత బాధ? యెలా వుంటుంది నమ్మకం? 'లెఖ్ఖ' అన్న తర్వాత తప్పులుండవలసిందే! అలా పడిన తప్పులకి మీమీ కాతాలలో యెంతెంత ఖర్చుపద్దులు రాసుకున్నారో చూసుకోవలసిన అవసరం కూడా కనపడుతుంది"

ఆ సమయానికి యమధర్మరాజుగారి కుడిచెయ్యి మీసంమీదికి పోయింది; అన్నారు:

"చూడండి పంతులుగారూ! మా దివాణంలోకి మీరు రావలసిందే! మీరు గొప్ప ఎకౌంటెంట్లు...అందులో చాలా చాలా నిఖార్సయినవారు. ఎవడో పరాయి విరోధిగాడి ఎకౌంటు సరిచూస్తున్నప్పుడు కూడా - వాడికి వెళ్ళవలసిన అణాపైసలు

# 'యమధర్మరాజుగారు నమిలిమ్రింగిన తలకపిండి'

అక్షరాలా — వాడు కనీవినీ యెరగని అంశంలో కూడా — క్రమంగా పంచిపెట్టిన మీ వరవడి మా లోకంలో ఘనంగా ప్రతిధ్వనించింది. మా పరిజనులంతా మీకు స్వాగత ప్రవచనాలు చదువుతారు. మా చిత్రగుప్తుడు గారికి డెప్యూటీగా మిమ్మల్ని—?"

"అంత ఉద్యోగం యెందుకండీ నాకు — భరించొద్దూ? సిగరెట్లూ సినీమాలూ ఉండవు కద! ఏదో కాఫీ గతప్రాణిని. ఇలా గిలగిల కొట్టుకుంటూ చావనియ్యండి. కాశీయాత్ర కెళ్ళిన మా సీతన్నగార్ని తీసుకెళ్ళండి... వారూ ఆ ఉద్యోగానికి తగ్గ ఉజ్జీ..దిట్ట.."

పెదవి విరుస్తూ చిత్రగుప్తుడు: "సీతయ్య లెక్క సుష్టు అయ్యేసరికి ఇంకా చాలా కాలం పడుతుంది. ఎగవేసిన టాక్సు మూడులక్షలు. అది పదిలక్షలయ్యేదాకా వెలుగుతాడు. రోజూ పాతికమంది బ్రాహ్మణ భోజనం పెడితే మాత్రం? ఒక దేవాలయాన్ని నిర్మిస్తేమాత్రం? దానికదే —దీనికదే! మేం దిగిరావనవసరం లేదు. అతనే మా దగ్గరికి వస్తాడు—ఇంతకీ అది వేరే కథ!"

తను ఓవంక అతి ముఖ్యవ్యవహారం మాట్లాడుతోంటే అడ్డువచ్చిన చిత్రగుప్తుడు మీద రాజావారు రవంత చిరాకు వ్యక్త పరుస్తూ అన్నారు—

"క్వాలిఫయిడ్ ఎక్కౌంటెంట్లు మా దివాణంలో సగం పైగా వున్నారు. మేం తీసుకువెళ్ళే జనాభాలో మంచివాళ్ళ నందర్నీ ఎక్కౌంట్సు డిపార్టుమెంటుకు అవాల్టీ వేసుకుంటాం. మంచి వేతనాలు, వసతి సౌఖ్యాలు — భత్యం—అతి చక్కటి సదుపాయాలూ..." రాజాగారు ఒకవిధమైన ఆనంద లహరిలో తేలిపోసాగేరు. "ఎక్కౌంటెంట్లంతా మొత్తం ఎందరుంటారో యెరుగుదురా?"

"మహానుభావా! ఊహించుకోగలను... కొన్ని లక్షల మిలటరీ మనుష్యులని లెక్క కట్టేటందుకే కొన్ని వేల మిలటరీ ఎక్కౌంటెంట్లుంటున్నారు. వాళ్ళూ వీళ్ళూ కలిసి వంతమంది మీకు గుమాస్తాల సైన్యం వుండవచ్చు; వారంతా వేరే ఎక్కౌంట్సు మహా నగరాలలో నెమరు వేస్తూ వుండవచ్చు. ఇందులో స్వార్థపరులు, పరార్థపరులు, ప్రేమ పిచ్చిగాళ్ళు, భార్యల చివాట్లు తినుదార్లు అనేకులు! నే ననుభవిస్తున్నాను గదా! ఎవడో అపస్మారంలో వున్న ఓ గుమాస్తాగాడి పైత్య వికారానికి లెక్క లెవడి కొంపో మునిగిపోతుందీ—అని నా గోల!"

"ఎన్నటికీ జరగదు." చిత్రగుప్తుడు బల్ల గుద్ది చెప్పసాగేడు. "జరగలేదు — జరగబోదు...ఒక తప్పు కాదు; పావు తప్పు కూడా ఇంతవరకూ జరగలేదు—"

"మీ కెలా తెలుసు?"

"తెలుసు కాబట్టే — అన్ని కాతాలూ నే స్వయంగా రోజూ చూసుకుంటూ వుంటానని తల మొత్తుకుంటూంటే—"

"తోటకూర! స్వయంగా చూసుకుంటాట్ట! పేజీలు ఒక్కసారి తిరగవేసేసరికే యెనమండుగురు చిత్రగుప్తులు మారతారు — పద్దనిమిది మన్వంతరాలు కదలిపోతాయి—"

యమధర్మరాజుగారు సర్ది చెప్పసాగేరు: "వారికి ఆ ప్రత్యేక పవర్స్ ప్రసాదింపబడ్డాయండి... రేపు మీరే చిత్రగుప్తుడుగా ప్రమోటయినా..."

"నే నమ్మలేనండి...మీ లోకంలోని జనాభాకంతకీ మూల పునాదులనూ. మూల విగ్రాట్టులనూ మేము. అక్కడికి ఎగుమతీ అంతా ఇక్కడనుంచే—ఈ మనుష్యుల తత్వాలు పూర్తిగా నే నెరుగుదును. అల్లాంటి ప్రసాదాలు రోజూ డజనుసార్లు తినే మహానుభావులే ముందుగా మీ లోకానికి టిక్కెట్టు లేకుండా తయారు..."

చిత్రగుప్తుడు ఏదో పెద్దగా అరవబోయాడు.

"ఆట్టే అరవకండి" అన్నాను. "లెక్క చూపమని అడిగినవాడు లేడు. మీ రన్న మాటల్లా ఇన్నాళ్ళూ నెగ్గుతోంది" నాకు కోపం ఆగింది కాదు. రాజాగారికేసి తిరిగేను: "మీ యిద్దరి కాతాలూ ఒక్కసారి చూడాలని వుంది. మీ యిద్దరి పరిస్థితులూ ఎల్లా వున్నాయో తెలియాలి. లేదూ— మీ బ్యాంకి రిఫరెన్సివ్వండి..."

"... ............"

"ఇందాకా మనం తగాదా పడిన వ్యవహారంలోని ఆ ముగ్గురుమనుష్యుల కాతాలనీ తియ్యండి—"

"ఆ కాతాలు ఈ పుస్తకాల్లో లేవు: ఒకావిడ బెజవాడది. ఇద్దరు రిప్పూరివాళ్ళు—"

"నేనీపూట్లోనే కావుంట! నా కాతా పక్కనే — కనీసం పది పేజీలలో ఇటో — ఆ యిద్దరి కాతాలూ వుండాలి?"

నా తెలివి తేటలకి సంతోషించినట్లు చిరునవ్వుతో చిత్రగుప్తుడన్నాడు: "మీరు రాజమండ్రీ 'సి' లెడ్జరులో వుండేవారు. దరిమిలాని 'బి' లెడ్జరులోకి అవాల్టీ వచ్చారు—"

"అటుతర్వాత తమరు తలకాయ పగల కొట్టుకున్నారు?" అన్నాను బహు కోపంతో. "ధర్మరాజుగారూ! మీరు పేరు మార్చుకోవలసిందే..."

ఆయన ముఖంకేసి వింతగా జాలిగా చూస్తూ అన్నాను: "పెద్ద సందేహం ఒకటి నన్ను కొరుక్కుతినేస్తోంది ... నిన్నటి నుంచి అడుగుదామనుకుంటున్నా — నాలిక దాకా వస్తుంది; వీడు హద్దుపద్దులుదాటి పోతున్నాడేమో అని అనుకుంటారేమోనని ఇదయి వూరుకుంటున్నా..."

రాజాగారు చెవులు రెండింతలు చేసుకున్నారు. చిత్రగుప్తులు వైకల్పికంగా ముఖకళవళికలు నిలుపుకున్నారు.

"ఎన్ని నోములు నోచుకున్నానో! ఎన్ని పుణ్యాలు చేసుకున్నానో! ఈ దిక్కుమాలినజీవితంలో కాకపోతే గతించిన — అనుస్యూతంగావస్తున్న అవతారపరంపరలో ...ఎక్కడో ఎప్పుడో..."

శ్రీవారి ముఖాన సౌమ్యదరహాసచంద్రిక విస్తరిల్లుతోంది. చిత్రగుప్తుడు పళ్ళు నములుకుంటున్నాడు — వీలైనంత త్వరలో ఇతను ఓ దంతవైద్యుణ్ణిచూస్తే మంచిది — లోకోపకారం కోసం ... దంతవ్యాధున్నవాడు ఎదుటి హృదయాన్నర్థంచేసుకోగలిగే సానుభూతిచక్రంలో వుండడు.

"పరమ వేదమూర్తులు — న్యాయ ధర్మ ప్రభువులు — సర్వలోకజీవన శాసకులు అయిన మీ దర్శనభాగ్యం అబ్బింది; మీ మంత్రివర్యులసమేతంగా ... మీ దివాణంలోని కొంత రికార్డు సహితంగా ... ఎన్ని పురాణాలు తిరగవేసినా ఇటువంటిఅదృష్టం పట్టిన నరులు — వేళ్ళమీద లెక్క పెట్టవచ్చునేమో!"

యమధర్మరాజుగారు రడీగా వున్నారు — నే అడగడమే తడవుగా వరాలిచ్చెయ్యడానికి; ఆ వరస గ్రహించేకాబోలు చిత్రగుప్తుడు కేవలం తనకాళ్ళతోమాత్రం భరతనాట్యం చేస్తున్నట్లగపడుతున్నాడు.

"స్వయంగా — ఏకాయకీని — నరకపురీ రాజధానినుండి శ్రీ యమధర్మరాజావారే విచ్చేశా రెందుచేతనో? ఈ మామూలు కాగితపు మనిషి ప్రాణిగాడిని తీసుకపోడానికి! భటుల్లేరూ? కింకరులు!! అతి భయంకరులు!!!"

రాజాగారి ప్రసన్న తేజస్సు కొస్తా తక్షణ కరిగిపోయింది. గుండె లెక్కట్టింది కాబోలు. నాలిక దులుపు కున్నారు. పెదిమలు తడుపుకున్నారు.

తెలుగు పద్యం వప్పగించలేని బడిపిల్లకాయమాదిరి చూపులు చిత్రగుప్తుడుకేసి పోనిస్తూ, మెల్లగా వదిలేరు: "మీరు మహా పుట్టిపిండం అనీ, గలభా చేసేరకం అనీ, నేను 'పర్సనల్'గా కలగజేసుకోవాల్సిన వ్యవహారమనీ ఈయనగారు నా డైరీలో రాసివుంచారు..."

"అల్లా అపహరించండి స్వామీ!" నా కోపం చిరునవ్వుగా మారింది; ఏను

నాలో నాకే తెలిసిందికాదు. జాలికూడా వేసింది. "ఇంత అమాయకుడివి - ఎల్లా కాపురం చేస్తున్నావయ్యా?"

అతి మర్యాదగా మాట్లాడసాగేను-"ఇదే మాదిరి పర్సనల్ వ్యవహారం ఈ భూలోకం గాళ్ళతో ఈమధ్య ఎప్పుడైనా తటస్థపడిందా మీకు?...ఓ వందసంవత్సరాలలో ...పోనీ ఓ వెయ్యిసంవత్సరాలలో...లేదన్నట్లే కదా?...అర్థంకావడం లేదూ? తప్పుల తడకల లెక్కలు తయారయ్యాయి; అది ఈయనకి తెలుసు. సరిదిద్దించడానికి తీరిక లేదు అందాం...అశ్రద్ధ - పెళ్లాంమీద కోపం...అవన్నీ వేరేవుంచండి. లెక్కలు తయారయ్యేయ్. వ్యవహారం చేతులు దాటిపోయింది...అది కాస్తా బయటపడకుండా వుండడానికి మీ చేత్తోనే ఇన్ని అక్షింతలు వేయించెయ్యడానికి వేసిన ప్లాను... ఈ మహానుభావుడు!"

అంటూ ఒక్క చూపులబాణం విసిరేను-చిత్రగుప్తుడికేసి—

దానిధాటికి ఉలిక్కిపడ్డాడు...కూలిపోయాడు...

యమధర్మరాజుగారు కరడు కట్టుకుపోయినట్లయ్యారు. ఏదో గబగబా జపం చేసుకుంటూ, కంగారుతో గది వాకిలి వంక దృష్టులు పోనిస్తున్నారు; వారి దక్కని 'గంభీర' మీసాలు నీళ్లు గారిపోతున్నట్లు వేళ్లాడిపోతున్నాయి...

ఏదో అయ్యింది...పెద్దపిడుగు పడిందేమో! పెనువెల్లువ ఉబికి విరుచుకుపడుతోంది...జనసమ్మర్దం... కోలాహలం ... అరుపులు...నినాదాలు...

* * *

పదిపదిహేనుగురు ఋషిపుంగవులు - దూర్వాసులూ - విశ్వామిత్రవర్యులూ - త్రోసుకుంటూ - శాపాలు ధారపోసే ముఖకమండలాలతో ఒక్కుమ్మడి నా గదిలోకి ముంచుకు వచ్చేరు:

వాళ్లంతా 'సినీమా కోరస్' లాగ ఒక్కేసారి అరుస్తున్నారు. వీధిభాగోతం కనీకనపడని ప్రేక్షకుల కలకలం నేవయి వున్నాను. దూరంగా చూద్దునుకదా కిటికీలోంచి పెల్లుబుకుతున్న జనసమూహాలు కనపడుతున్నాయి.

నన్ను చూసో - నా అతిథుల్ని చూసో- పద్ధెనుతోంది. ముందున్న వాళ్లంతా చీల్చి చెండాడుకుంటూ ఒక కపిలుడు "యవరిదయ్యా యీ దున్నపోతు?" అంటూ గద్దించసాగేడు పెద్దగా. "యవర్దంట??"

ఆ గొంతు - జీవనమరణ మీమాంసలో పడి గిలగిల కొట్టుకుచస్తున్న వరాహమూర్తి మూలుగు అనిపించింది. అటయితే - దాని ఆసామీ స్వయంగా మా రాములు శెట్టి భాగస్వామి పున్నయ్య శ్రేష్ఠిగారిదే! అతని నడుంమీద వాళ్ల మిల్లు పొగగొట్టం విరుచుకు పడిందేమో-పాపం.

మళ్ళీ అతని రొలుగు నలుదిశలా మారుమ్రోగించేది. నాకేమీ అర్థమవడంలేదు. నా అతిథులవేపు చూశాను. వారిద్దరూ ముఖాలు చూసుకున్నారు. ఇప్పుడు చేతిగోళ్లు చూసుకుంటున్నారు.

"కొంప ముంచేసిందండీ దున్న..." నన్ను గుర్తుపట్టిన పున్నయ్య ఎలుగెత్తి ఏడ్చేస్తున్నాడు; సంగతి సందర్భాలన్నీ వివరంగా చెప్పడానికిగాను ఆమాత్రం ఆపగలిగేడు.

ఆవరణలోంచి ఏవో కొత్త నినాదాలు బయలుదేరేయి. రాములు కంఠం కూడా వినపడుతోంది. పదిమంది పదిస్వరాల వసవలు వల్లిస్తున్నారు. జనాన్ని తోసుకుంటూ లోపలికి వస్తున్న రాములు—

"ముందు దున్నని కట్టెయ్యండ్రా-నిలువునా కట్టెయ్యండి..." అంటూ పరిజనానికి ఆర్డరిచ్చేడు.

నాకేసి చూస్తూ పున్నయ్య "చూడండి ఆ దున్న-" అని గొల్లుమనబోయాడు.

"చూసేదేముంది? దున్నంటే యరగడా పంతులూ?" రాములు సమాధానం. "రెండు బారల కొమ్ముల తాటిపట్టె మొహాపు మొద్దవతారం...ఓ...దానికేం? పోగ్గా నెమరేస్తో వాకిట్లో కావిలి కాస్తోంది!"

కిటికీదాకా వెళ్ళి మహోత్సవ సౌందర్యం కన్నులారా చూద్దామనే అభిలాషతో, ఎల్లాగో వోపిక చేసుకుని లేచి నిలబడ్డాను. ఎవరో నలుగురు నన్ను బలవంతంగా నేలకు అదిమిపట్టుకుంటున్నట్లనిపించింది. ఉత్సాహంమీద వచ్చిన బలంతో వారిని ప్రక్కకునెట్టి రెండడుగులు వేసి కిటికీలోంచి చూద్దునుకదా—

శ్రీ దున్నగారు నిగనిగలాడుతూ, తమ నిశాచర స్వరూపానికి జడత్వమారోపించుకుని ఒక మబ్బుకొండలా నిలుచుని వున్నారు: క్రీగంట మనుష్యులందర్నీ వీక్షిస్తున్నారు-ఈ గొడవలు తమ కేమాత్రం సంబంధించనట్లు; తమ స్వరూప మిక్కడ లేనే లేనట్లు!

"యవరిదంట?"

అప్పటికి మళ్ళీ మంచంమీద కూలబడ్డాను. ప్రశ్నకు సమాధానం చెప్పినది నేను:

"పున్నయ్యగారూ! అది ఈ బ్రాహ్మణుగారిది! ఆ దున్నగారిని వీరు స్వయంగా ఎక్కి దిగివచ్చారు...పాపం! అందుకనే తన యజమాని వున్న స్థలానికి వచ్చి నిలబడిపోయి నెమరువేస్తోంది—"

పున్నయ్య కోపం ఎగిరిపోయి వెటకారంలోకి దిగింది.

"భలే దున్న సవారీయే!...మోటార్లు లేవా సైకిళ్లు లేవా—బండి కట్టుకు రాక పోయావా?...పోనీ గాడిదమీదైనా దిగకపోయావా దొరా? దొరగ్గా దొరగ్గా దున్న దొరికిందా సాములోరూ మా కొంప తీకడానికి—" అని ముక్తాయింపులు పాడేడు:

"దున్నని కట్టేసుకోకపోయావ్టయ్యా??" అని ఎవరో అనుపల్లవి అందుకున్నారు.

ఆ వర్షానికి తల వంచుకున్నారు ధర్మరాజుగారు.

"దాని శిఖతరగా—" ఇక చరణాలు పూర్తిచేయసాగేడు రాములు, "ఇదేం దున్నండీ పంతులు...అసలు దానికి దానా పడేస్తున్నాడో లేదో...మా కొంప కూలిపోతే...నాలుగు వందల ముప్పై నాలుగున్నర *శెనగపిట్టు బస్తాలూ మటుమాయం చేసిందండీ..." (* శెనగపిండి: వేరుశెనగ తెలకపిండి.)

అంటూ ప్రారంభించి వరస వరసలుగా గొల్లున ఆలాపన చేశాడు.

* * *

కథంతా నాకర్థమయింది. వ్యాఖ్యానం నలుగురికీ తెలియ చెప్పసాగేను:

"అది స్వయానా యమధర్మరాజుగారి వాహనం. దాని మొండిగోడ వీపుమీదనే ధర్మదేవత సింహాసనం. దానికి అడ్డేమిటి? తిరుగేమిటి??

"ఎన్నో జన్మల ఎంతెంతో పుణ్యం చేసుకుని అది దేవలోకంలో దున్నగా పుట్టింది...కానైతే జాతికి అసలైన నిసలైన దున్నపోతు. మన మామూలు దున్నలు చేసే ప్రతి పనీ అమానుషంగా, విపరీతంగా - చేయగలదు.

"దాని బుద్ధి బహు సూక్ష్మం. దానికి తోడు రవంత దూరదృష్టి కూడా వుంటుందేమో!

"యమరాజుగారు నా దగ్గిర పీఠం వేసుక్కూచున్నారు. ఎంతకీ తెములని వ్యవహారంలో ఇరుక్కుపోయారు. ఎంతసేపని కాళ్లమీద గరుడసేవ చేస్తూ నిలబడి వుంటుంది? అందులోనూ రాకరాక ఎంతకాలానికో భూలోకానికి వచ్చింది ... చిన్ని షికారు తియ్యాలనుకుంది...

"ఒక్కసారి తలాతోకా ఆడించేసరికి - దగ్గరేవున్న మీ వేరుశెనగ ఫ్యాక్టరీ - గోడవున్లో పకోడీలలా ఘుమఘుమలాడుతూ పడివున్న తెలకపిండిగుట్టలూ వాసన పట్టింది. జిహ్వాచాపల్యం. ఎన్నాళ్లయిందో యేమో! ముక్కుపుటాలు ఎగరవేసింది; నాలిక పీకొక్కసాగింది...

(22-వ పేజీ చూడండి)

# 'యమధర్మరాజుగారు నమిలిమ్రింగిన తెలకపిండి'

"అలా అలా షికారు బయలుదేరింది. మీరు చూసుకోలేదు. గోడవున్నలో ఉరికింది. పని ప్రారంభించింది.

"అయిదుగంటలయ్యేసరికే ఫ్యాక్టరీకట్టేసుకున్నారు. లోపల మున్నగారున్నారనే సంగతి చూసుకోకుండా తలుపులు బిగించేసుకున్నారు - మా గుమాస్తాలు.

"ఇంకేముంది? పిట్టుగుట్టలు కొస్తా ఉప్పని ఊదేసింది. తలుపులు బిగించున్నాయి. ఎంతచెడినా దేవతామున్నలకి రాజా. లోపల చిక్కడిపోయింది. ఓవంక టయిమయిపోతోంది. మర్యాదా కోసం మానం చంపుకుంటుందా? గోడ పగలకొట్టుకొచ్చేస్తోంటే మీరంతా మూసి, పోలోమని దానికెనకాల పడ్డారు..."

కథ ముగించేను. ఒక్క నిముషం విస్మయంతో ఎవరూ మాట్లాడలేదు. పున్నయ్య కిటికీదగ్గర కూలపడిపోయాడు. తన రెండు చేతులూ నెత్తిమీద బోర్లించుకున్నాడు...

"యవరుబాబు యీయన్న?" ఒక జీతగాడి బాధ. "యమరోజాగోరా? మరి కొదన్నా వేటుండి?"

"యమధర్మరాజు?!" సగం కథలో వచ్చిన నారాయణ తన పళ్లనన్నిటినీ ఒక్కసారి బయటకు పారేశాడు, "నోట్లో కోరల్లేవేం? చేతులో మోకుతాడు లేదేం?" అంటూ నవ్వబోయాడు.

"ఓ యమరాజుగోరో! కొంప ముంచినారండోయ్ -" అంటూ ఇంకో ఫ్యాక్టరీ జీతగాడు ఆయనకి సాష్టాంగం పడ్డాడు: లబలబమన్నాడు. "నా పానాలు పోతుండాయ్. బాబూ - రచ్చింపించండి...నా పెల్లాం యెంకడితో లేసిపోయిందుండి..."

అందరూ నవ్వబోయిభయపడ్డారు. యమధర్మరాజుగారుమాత్రం ఇవేమీ పాటించుకోక తమ అరచేతుల సౌభాగ్యాన్ని తిలకిస్తున్నారు.

ఇక గత్యంతరంలేక పున్నయ్యగారు పుత్రశోకం ప్రారంభించేరు -

"మామూలు మున్నపోతుల్లోనే కొంపలు గుండమైపోతుంటే ఈ దేవతామున్నలు కూడా దాపరించాయేంరా దేవుడా..."

"దాన్దేం తప్పు? యమధర్మరాజుగారితో అదీ వొచ్చింది. ఆకలేసింది. తింది..." అని ఓ గుమాస్తా సమర్థించేడు.

"ఒక్క యమధర్మరాజుగారే కాదు చిత్రగుప్తులవారుకూడా వేంచేశారు -" అన్నాను.

"ఆరు దేనిమీదక్కి వొచ్చినారంట?"

ఈ ప్రశ్నకి సమాధానం వచ్చేలోగానే వేరోక జీతగాడు అందుకున్నాడు:

"సిత్రగుప్తులుగోరుకూడా సాయంగా వొచ్చినారేటుండి? మా అమ్మనోం కూడా సేసిందుండి...యంత జమకట్టించిండో! ఐదు పదులిత్తినాలు కర్చయివాయుండి... సిత్తగించాలి పంతులుగోరు...కొంత రికిమిండు సేపించాలుండి..."

మా రాములు కొత్తసేపు గోళ్లు గిల్లుకున్నాడు. నాకేసి తిరిగి వ్యాకులపడసాగేడు. అతని బాధ చూడలేక నేను మెల్లగా నడుం వాల్చేను—

"పంతులుగారూ! యేం చెయ్యమంటారు? మీరు యరగనిది కాదు...ఇంతవరకూ మా లెక్కలలో నూటయిరవైయారు బస్తాలే పిట్టు నిల్వ చూపిస్తున్నాం; మిగిలిన వన్నీ బ్లాకువి: లెక్క ప్రకారం వ్యవసాయం డిపార్టిమెంటు వారిచ్చే పర్మిట్లకి ఆ స్టాకు నిల్వ విడుదలచెయ్యవలసిందే!..."

నే కళ్లుమూసుకుని వింటున్నా - ఎరిగున్న వ్యవహారమే అయినా. "ఈ బ్లాకు మార్కెట్టు పిట్టు లెక్కలు వేరేరాసుకుని యేనెలకానెల భాగస్తులం పంచుకుంటున్నాం...మొత్తం కోటిస్వామితో కలిసి ఆరుగురం భాగస్తులం...వీళ్లందరికీ యేం చెప్పను? వ్యవసాయం డిపార్టిమెంటు కెలాగ? లెక్కలా చెపతా? పర్మిట్లకి డెలివరీ ఎక్కణ్నించిస్తా? వారంట్లు...సంజాయిషీలు...లంచాలు...నూలాభాలు గూబల్లోకొచ్చేయ్...కంపెనీ దివాళా...!"

"జరిగిన సంగతంతా చెపితే?"

"ఓరి పిచ్చినాయనా! యవడు నమ్ముతాడా? పున్నయ్యొక్కడున్నాడు కాబట్టి పలకడు...మన మిగిలిన భాగస్వాములే నవ్వుతారుకదరా! సొమ్ముపోయిందిపోగా నవ్వులపాలా?? బతుకు!! ఓ వంక పగిలిపోయిన గోడవును గోడ రిపేరు చేయించుకోవాలె—"

రాములు కడుపులో రగులుకు రగులుకు వస్తున్న అగ్నిపర్వతం బద్దలైపోయింది.

"బస్తా ఒక్కంటికి అయిదురూపాయలందిపుచ్చుకుంటేనేగాని ఆసామీకి డిపార్టిమెంటు దగ్గిర్నించి పర్మిట్టు రాదు. * కంట్రోలు రేటుకి రూపాయకంటే యెక్కువ పుచ్చుకోడం లేదు మేం. స్టాకు నిల్వ తేడా వుందీ అంటే ఫైను..... బంట్రోతుగారిదగ్గిర్నుంచీ చేతులు తడపాల్సిందే. కనకాయ ధర గిరాకీ. లెక్కల బనాయింపుకి మాత్రం మిల్లు ఎనిమిదిగంటలే పనిచేస్తుంది. లోపాయికారిగా రాత్రిళ్లు ఇంకో అయిదారు గంటలు కమ్మాద్రి పడుతున్నాం - గంటకీ పది రూపాయలు వాళ్ళ మొహాన్న పోసి...ఇంకేం వుంది... వ్యాపారం గీపారం నూనేసి రంగనాయకులు కోటిలా ఖావిలో దూకాల్సిందే!"

(* తెలకపిండి రైతులు ఎరువుగా ఉపయోగిస్తారు. దీనిమీద కంట్రోలు 1945 ఆ ప్రాంతంనించీ కొన్ని సంవత్సరాలు వ్యవసాయం డిపార్టిమెంటు చేతిలో వుండేది.)

ఇంతవరకూ ముంచుకొచ్చిన తర్వాత నే నూరుకోలేకపోయాను:

"అయితే గుప్తాగారూ! ఇప్పుడు మా రాములు శెట్టికి జరిగిన ఈ ఘోర కాండ అంతా స్వయంగా తిలకించారుకదా? ఈ కాండని ఎవరెవరికి ఎంతెంత చొప్పున యేవిధంగా పంచుతారో—అందులో మీరూ మీ రాజాగారూ మీ మున్నగారూ యెంతెంత తినగలరో - ఈ నష్టాన్ని మా రాముల్ని ఏవిధంగా భర్తీచేసుకోమంటారో—మీమీ లెక్కల్లో ఎంట్రీలు ఏవిధంగా రాస్తారో చూడాలి...మాట్లాడరేం?" తల పైకెత్తుతూ అడిగేను "ఏరీ? చిత్రగుప్తులుగారూ!"

చిత్రగుప్తుడక్కడ లేడు!

"వరండాలో చూడండి..."

నలుగురూ ఆయనకోసం వెతకసాగేరు. ఎవరో అన్నారు: "యిందాకా యిలా వెళ్ళిన పిలకశెట్టిగారేనా?"

పుస్తకాలూ లేవు - ఉఘాయించేను, సందు చూసుకుని...చీకటిచాటు నే!

నాకు ఆశ్చర్యంవెయ్యసాగింది. ఎంతెంత మనుష్యులయితే నేమి? చివరకు అంతే! మా పరిజనమంతా ఆవరణ గాలిస్తున్నారు కాబోలు.

ఇన్ని లంఖణాలమీదట ఈ గోల నాకు చాలా నీరసం తెచ్చింది. యమధర్మరాజుగారేమంటారో వినాలని వుంది. నిమీలిత నేత్రాలతో పడుకునివున్నా.

నా చెవుదగ్గిర ఏదో సవ్వడి...కళ్లు తెరిచా...రాజాగారు కిటికీలోంచి బయటికి దూకుతున్నారు. లేవబోయాను - నా చెయ్యి ఎవరో గట్టిగా పట్టుకున్నారు. విదుల్చుకోబోయా - ఇంకొకరు నన్ను కదలనియ్యలేదు.

విసుకొచ్చి కళ్లు మూసుకున్నా...

శంకరయ్య మాటలు: "ఇంక భరవా లేదు...మనిషి తేరుకుంటున్నాడు..."

కొంతసేపటికి రాములు మాటలు- "నారాయణా! నిన్న సాయంకాలం వొచ్చినట్టున్నాడు-ఆ బ్రాహ్మణ నిడమానూరాయన-వెళ్లినట్టేనా?"

"అతని పంచీ బుట్టా తీసుకుపోయాడు - ఓ గంటయింది!"

నా చెయ్యి వదలి శంకరయ్య సంతోషిస్తున్నాడు: "వంటౌషధాలు - మంచివి - వెంటనే గుణం కనపడింది...."

నే మాట్లాడకుండా వుండలేకపోయాను:

"ఇదంతా-మున్నపోతుగారి తెలకపిండి!"

★